తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
04 మే 2026
పేజీలు : 8
Follow :



## ఎర్రజెండా ముద్దు బిడ్డా ఆంజనపల్లి జానయ్య విగ్రహ ఆవిష్కరణ

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు

**పెన్ పహాడ్, మే 03 (జనంసాక్షి) :** ఎర్రజెండా ముద్దుబిడ్డ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ ఆంజనపల్లి జానయ్య అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామంలో ఆదివారం అంజనపల్లి జానయ్య మొదటి వర్ధంతి సందర్భంగా తన సతీమణి సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు అంజనపల్లి పిచ్చమ్మ జానయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద కుటుంబం లో పుట్టిన జానయ్య పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు చిన్న తనం లోనే ఎర్రజెండా చేత బట్టి ఉప్పల మట్టయ్య, తన అన్నలు అంజనపల్లి జానయ్య సైదయ్య, ఈదయ్య అడుగుజాడలలో నడిసి గ్రామం లో సిపిఎం పార్టీ కోసం నిరంతరం కృషి చేసేవారనీ అన్నారు. రాజకీయంగా ఎన్నో మార్పులు వస్తున్నప్పటికీ, సీపీఎం పార్టీలో ఉండి ప్రజల సమస్యల కోరుకు పోరాటం చేశారన్నారు. ఈ విగ్ర ఆవిష్కరణ జానయ్య కుటుంబ సభ్యులు స్వంత ఖర్చులతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప స్ఫూర్తినీ ఇస్తుందని తెలిపారు. రానున్న రోజులలో మేడే పోరాట స్ఫూర్తితో పేద ప్రజల హక్కుల కొరకు, కార్మిక కర్షక ఐక్యత కొరకు, పాలకుల విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని నెమ్మాది పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, సీపీఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, అంజనపల్లి పిచ్చమ్మ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రనపంగ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు మండల కేంద్రంలో ఆదివారం దొడ్డ నరసయ్య గారి భవన్ వద్ద ఏఐవైఎఫ్ సంఘ పతాకాన్ని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1959 మే 3న స్థాపించబడిన ఏఐవైఎఫ్ నాటి నుండి నేటి వరకు యువత పక్షాన నిలబడి పోరాడుతోందని గుర్తు చేశారు.





## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

**భూదాన్ పోచంపల్లి, మే 3 (జనంసాక్షి):** పట్టణ కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన గుండేటి రాజు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, 13వ వార్డు కౌన్సిలర్ సూరపల్లి రాధిక రమేష్ హాజరై నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాధిక రమేష్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు పట్టుచీర, ధోతి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్, రుద్ర, చంద్రప్రకాష్, మహేందర్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో గాయపడిన రిపోర్టర్ మల్లేష్‌ను పరామర్శించిన టీజేఏ నేతలు



**భువనగిరి, మే 3 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి పట్టణానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ బోయిని మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనకు మనోధైర్యం కల్పించారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ప్రమాదాల నేపథ్యంలో ఇలాంటి సంఘటనల సమయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేయాలని షానూర్ బాబా కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా ఫసిఉద్దీన్, ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల నష్టంపై ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పరిశీలన

### పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు



**హాలియా, మే 3 జనంసాక్షి :** హాలియా పట్టణంలో కురిసిన అకాల వర్షం, ఈదురు గాలుల ప్రభావంతో అంగడి బజార్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నాగార్జునసాగర్ శాసన సభ్యుడు కుందూరు జయవీర్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసిన అనంతరం, కూలిపోయిన స్తంభాలు, చెట్ల తొలగింపు పనులను తక్షణమే చేపట్టి, విద్యుత్ సరఫరా మరియు సాధారణ పరిస్థితులను పునరుద్ధరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, హాలియా మున్సిపల్ ఉపాధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, రెండో వార్డు సలహాదారు నకరికంటి సైదులు, ఐదో వార్డు సలహాదారు చిట్టిపోలు కరుణసాగర్ తదితరులు పాల్గొన్నారు. అకాల వర్షాల వల్ల కలిగిన ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు

**బీబీనగర్ (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ నేత, దివంగత జిట్ట బాలకృష్ణ రెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన ఆల్వా అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన జిట్ట బాలకృష్ణ రెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా రైతులకు కనీసం వసతులు కల్పించేం దుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు చల్లని మంచినీరు అందించడం మన బాధ్యత. జిట్టన్న స్ఫూర్తితో మునుముందు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య, ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, వార్డు సభ్యులు ఆల్వా లింగారెడ్డి ,ఆల్వా పుష్పమ్మ , దేశం శ్రీనివాస్ గౌడ్ ,దాసరి నాగలక్ష్మి కృష్ణ ,నూనె అమృత రాములు ఆముదాల సదానందం, ఎండి రేష్మ ఉస్మాన్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కందాడి రవీందర్ రెడ్డి, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి , రైతు సంఘం అధ్యక్షుడు ఆల్వా బుచ్చిరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# కోనేరు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట మే 3 (జనంసాక్షి)**
ఇటీవల ఆత్మహత్య చేసుకున్న యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కోనేరు నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పై పడి బోరున విలపించారు. జరిగిన సంఘటన గురించి వారు వివరించారు.

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండపైన దుకాణమే ఆధారంగా జీవనం సాగిస్తున్న కోనేరు నాగరాజు తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పోషించుకుంటున్నాడు. ఇటీవల ఆయనకు ఒక వివాహ సంబంధం రాగా వారు మొదటగా ఖాయం చేసుకుందామని చెప్పారు. ఆ తరువాత కొండపైన దుకాణాలు రద్దు అవుతున్నాయి అనే విషయాన్ని తెలుసుకొని, కొండపైన దుకాణమే జీవనాధారంగా మీరు జీవిస్తున్నారు కదా, కొండపైన దుకాణం రద్దు అయితే మీరు ఎలా బతుకుతారు, మా అమ్మాయిని ఎలా పోషిస్తారు మేము ఆలోచించుకొని చెబుతాం అని వారు వెనకడుగు వేసినట్లు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో వివాహ సంబంధం రద్దు కావడంతో అటు కొండపైన దుకాణాలు





రద్దవుతాయేమోనని ఆందోళనతో తీవ్రమైన మనస్థాపానికి డిప్రెషన్ కి లోనై ఇటీవల ఇంట్లో ఎవరికి చెప్పకుండా కోనేరు నాగరాజు బయటికి వెళ్లిపోయి ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. అని కుటుంబ సభ్యులు బోరున వినిపిస్తూ ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చిన ఎమ్మెల్యే వారి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అక్కడే ఉన్నా పలువురు కొండపైన వ్యాపారమే ఆధారంగా బతుకుతున్న వ్యాపారులు కొండపైన దుకాణాలు రద్దు అయితే తమ పరిస్థితి ఏమిటని తమ ఉపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దురుద్దేశంతో ఈ విధంగా కొండపైన దుకాణాలను రద్దు చేయాలని కుట్ర చేస్తున్న వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. గతంలో మాదిరిగానే వ్యాపారులకు దుకాణాలు ఉండే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి హామీ ఇచ్చారు. తమది ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అని సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటామని చిరు వ్యాపారులు ఉపాధి లేనివారికి తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు.ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ ధర్మకర్త పేలిమిల్లిశ్రీధర్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, బిక్షపతి, కలకుంట శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పది ఫలితాలలో మెరిసిన ముష్టిపల్లి హైస్కూల్

### విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యం అంటున్న ఉపాధ్యాయులు

**నాంపల్లి,మే 03 (జనంసాక్షి)**
నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి హై స్కూల్ వరుసగా ఎస్ఎస్సి రిజల్ట్ లో నూరు శాతం రిజల్ట్ సాధించడమే కాకుండా గ్రామస్తుల విద్యార్థుల తల్లిదండ్రుల ఆదరణ పొందుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. గత సంవత్సరం సైన్స్ లో నూటికి 98 మార్కులు సాధించి నేడు తెలుగులో నూటికి 97 మార్పులు సాధించి అద్భుత విజయం సాధించిందని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. ఎస్ఎస్సి రిజల్ట్ లో వరుస విజయాలతో మండలంలో ప్రత్యేకత సంతరించుకుంది. దీంతో గ్రామంలో పాఠశాల పట్ల ఉపాధ్యాయుల పట్ల మరింత ఆదరణ పెరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కుల మంజుల మల్లయ్య యాదవ్ పాఠశాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించుటకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని విద్యార్థుల సంఖ్య పెంచడంలో గ్రామ పెద్దల తల్లిదండ్రుల సహకారంతో పాటు సమీప గ్రామాల పిల్లల తల్లిదండ్రులతో కూడా మాట్లాడి అభివృద్ధి పథంలో నడిపించుటకు సాయి శక్తులకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



## ఉచిత వైద్యం పేదలకు ఎంతో ఉపయోగం సర్పంచ్

**వలిగొండ, మే 3 (జనంసాక్షి)**
మండలం లోని పులిగిల్ల గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ వేముల అనుష మల్లేష్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇతర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న వారికి ఉచిత వైద్య శిబిరం ఎంతో ఆసరాగా నిలిచింది అన్నారు. దాదాపు 200 నుండి 300 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దాహాన్ని తీర్చేందుకే చలివేంద్రం సర్పంచ్ వెంకటేశం

**వలిగొండ, మే 3(జనంసాక్షి)**
మండలంలోని వేములకొండ గ్రామంలో దాతలు ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ , శాలివాహన కుమ్మరి సంఘం కార్యదర్శి అరూరు రమేష్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ ఏర్పుల వెంకటేశం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతో గా ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా చెట్టిమల్ల ప్రశాంత్

**చింతపల్లి, మే 03(జనంసాక్షి)**
అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మండల అధ్యక్షునిగ చెట్టి మల్ల ప్రశాంత్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షునిగ బండి కార్తీక్,ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి సైదులు,సహాయ కార్యదర్శి పంబలి యాదగిరి,గౌరవ అద్యక్షులు గాధరి జంగయ్య,నల్లవెల్లి యాదయ్య,నల్లవెల్లి సదానందం, గౌరవ సలహ ధారులునల్లవెల్లి ప్రభాకర్,నల్లవెల్లి రామకృష్ణ,నల్లవెల్లి సైదులు,గౌరవ సలహా సభ్యులు బండి లక్ష్మీకాంత్, ఆనంద్ కుమార్, నల్లవెల్లి యాదగిరి, అడ్వైజర్ కమిటి సభ్యులుగంటల ఆంజనేయులు, ఆవుల మల్లయ్య,పంబలి వెంకటయ్య కార్య నిర్వాహణ పౌండర్ సభ్యులు నల్లవెల్లి సంజీవ,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీని పలువురు అభినందిస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చెట్టి మల్ల ప్రశాంత్ మాట్లాడుతు అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు ఎన్నికకు సహకరించిన సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానసిక స్థితి సరిగా లేక ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**గరిడేపల్లి, మే 3 (జనంసాక్షి):**
గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలంలోని చిన్నగారకుంట తండాకు చెందిన మలోతు శ్రీను నాయక్ 59 సంవత్సరాలు కు భార్య ఇద్దరు కుమారులు గత కాలంగా మృతుడు మిర్యాలగూడ పట్టణంలో భార్య భద్రమ్మతో కలిసి అక్కడే ఉంటూ అప్పుడప్పుడు తండాకు వచ్చి వెళ్లేవాడు.గత ఐదు సంవత్సరాలుగా మృతుడు తనను ఎవరో పిలుస్తున్నారు నేను వెళుతున్నాను అంటూ పిచ్చి పిచ్చిగా చేస్తుండగా కుటుంబ సభ్యులు హాస్పిటల్ రమ్మని కోరిన వెళ్లకుండా అదేవిధంగా చేస్తూ నిన్న సాయంత్రం మిర్యాలగూడ నుండి గారకుంట తండాకు వచ్చి ఆదివారం ఉదయం 5.30 గంటల సమయంలో తన పొలంలోని చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయాడని మృతుని మరణంపై ఎలాంటి అనుమానం లేదని మృతుని చిన్న కుమారుడు మాలోతు రాజేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# కస్నాతండా గ్రామంలో సీపీఐ పార్టీకి షాక్

## సీపీఐ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు



**ఖమ్మం రూరల్, మే 03(జనంసాక్షి)**
ఖమ్మం రూరల్ మండలం కస్నాతండా గ్రామంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ కీలక నాయకులు,కార్యకర్తలు సహా మొత్తం 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. గ్రామ సీపీఐ పార్టీ కార్యదర్శి ఆవిరేని కృష్ణతో పాటు బొంగరాల వెంకన్న, అవిరేని నాగేశ్వరావు, అవిరేని వెంకన్న, అవిరేని బజారు,వాళ్లలా భూషయ్య, వాళ్లలా వెంకన్న, మారుతి వీరబాబు, గడ్డం వెంకటేశ్వర్లు, మారుతి జమదగ్ని తదితరులు తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ చేరిక కార్యక్రమం గ్రామసర్పంచ్ బానోత్ పాపా సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మారుతి ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సంద ర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండు వాలు కప్పి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని భావించి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈపరిణామంతో కస్నాతండా గ్రామంలో సీపీఐ పార్టీకి రాజకీయంగా గట్టి దెబ్బతగిలిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఐడీసీ చైర్మన్ రాయల నాగేశ్వరావు, స్వర్ణ కుమారి, మద్ది మల్లారెడ్డి,మద్ది మల్లారెడ్డి,కళ్లెం వెంకటరెడ్డి, తోట వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి





**కల్లూరు మే 03 (జనంసాక్షి)**
కల్లూరు లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. కల్లూరు పట్టణంలోని అరోమా కాఫీ షాప్ లో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ పొంగులేటి ప్రసాద్ రెడ్డి స్థానిక ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపానికి ఎండ వేడి తీవ్రంగా ఉన్నందు వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రయాణికులు బాట సారులు తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బకు గురి కాకుండా కొంత ఉపశమనం కలిగించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధుల సౌజన్యంతో ప్రతిరోజు మధ్యాహ్నం పూట ఉచిత మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తొలి రోజు కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఆర్ధికంగా ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు,, జిల్లా నాయకులు పసుమర్తి చందర్రావు తక్కెలపాటి ప్రసాద్ పోట్రు అర్జున్ రావు యాసా శ్రీకాంత్ షేక్ ఉస్మాన్, కిసర శ్రీనివాస్ రెడ్డి బైర్ల కాంతారావు దారావత్ రవికుమార్, ఎస్ కే రహమత్ నల్లగట్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం కల్లూరు మండల పరిధిలోని క్రొత్త ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన నాగళ్ళ శ్రీనివాస్ రావు కుమార్తె వివాహం సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి హాజరై ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు అర్జున్ రావు, నాగళ్ళ పరమయ్య, వెంకట్రావు, పసుమర్తి చందర్ రావు, పాలడుగు రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏగుపాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తా

## మాజీ ఎమ్మెల్యే మెచ్చ

### కాంగ్రెస్ పాలనపై నిప్పులు చేరిగిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ

**చంద్రుగొండ మే 3( జనంసాక్షి ):**
తెలంగాణ రాష్ట్రంలో మునిపెన్నడూ లేనివిధంగా రైతుల వెన్ను విరిచేలా పాలన కొనసాగుతుందని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం చంద్రుగొండ మండలంలో విస్తృత పర్యటన చేసిన ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు తొలుత దామరచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పేరుకుపోయిన ధాన్యపురాసులను చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా పాలన అంటూ ప్రజలకే వెన్నుపోటు పొడిచే విధంగా అబద్ధపు హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రస్తుతం రైతుల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. గతంలో కెసిఆర్ హయంలో ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసి రైతుల ఖాతాలో పది రోజుల్లో డబ్బులు జమ చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా మనమంతా కలిసి త్వరలో ఆందోళన చేసి ప్రభుత్వాన్ని ఎండగట్టి మనకు రావలసిన, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాక వదలకూడదని ఆయన అన్నారు. అధికారుల సైతం తొత్తులుగా ప్రభుత్వానికి పనిచేస్తున్నారని రైతుబంధును ఎగ్గొట్టి రైతు బీమాను పాతాళానికి తొక్కి రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వానికి చేతకాకపోతే వెంటనే గద్దె దిగాలని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, సర్పంచులు కోడం కృష్ణవేణి స్రవంతి ప్రవీణ్ ప్రకాష్ తోపాటు నాయకులు ద్వారా బాబు వెంకటనారాయణ భూపతి రమేష్ అంజన్ రావు మేడామోహన్రావు సురా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తరలిస్తున్న రెండు లారీలు, జేసీబీ పట్టివేత








**బూర్గంపహాడ్ మే 03 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు పాల్వంచ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం మెరుపుదాడులు నిర్వహించి రెండు లారీలు, ఒక జేసీబీని పట్టుకున్నారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి... కిన్నెరసాని వాగు నుంచి ఇసుకను తీసుకువచ్చి మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ లో నిల్వ చేసుకుని అక్కడి నుంచి జేసీబీ తో లారీ లో లోడ్ చేసి తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని ఒక లారీ, ఒక జేసీబీ తో పాటు అశ్వాపురం నుంచి మోరంపల్లిబంజర్ వస్తున్న మరో ఇసుక లారీని పట్టుకుని బూర్గంపహాడ్ పోలీస్టేషన్ లో అప్పగించారు. ఈ దాడుల్లో టాస్కోఫర్స్ ఎస్ ఐ జలకం ప్రవీణ్, సిబ్బంది ఉన్నారు.



# అభయ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ చెన్నారెడ్డికి సన్మానం

**పెనుబల్లి, మే 3(జనంసాక్షి)**
అభయ ఎడ్యుకేషన్ సొసైటీ వి ఎం బంజర్ కార్యవర్గం ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ వి చెన్నారెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు వంగా నరసింహస్వామి గృహంలో కార్యక్రమం జరిగింది. చంద్రు గొండ మండలం రాజాపురం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి తిరువూరులో వైద్యశాలను నిర్వహిస్తూ ప్రతి ఆదివారం పెనుబల్లిలో ప్రజలకు అందుబాటులో తన వైద్య సేవలు అందించడం పట్లఎడ్యుకేషన్ సొసైటీ హర్షం వ్యక్తం చేస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సేవలను మండల వాసులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చంద్రుపట్ల వెంకటేశ్వరరావు దొడ్డా ముత్యం, నల్లమోతు సునీల, ఎస్కే హుస్సేన్, నాగు బండి రాజేష్, బోయినపల్లి చందర్రావు తదితరులు పాల్గొన్నారు.




# కార్మికులకు రివర్ సైడ్ రోటరీక్లబ్ సన్మానం

**బూర్గంపహాడ్ మే 03 (జనంసాక్షి)**
భద్రాది కొత్తగూడెం జిల్లా :- తమ సమస్యల పరిష్కారం కోసం 39 రోజులుగా రిలేదీక్షలు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులను మే డే సందర్భంగా రోటరీక్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్ సైడ్ నాయకులు ఆదివారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, సర్వేశ్వరరావు, ఎండీ.యాకూబ్ పాషా, బల్లెం నాగయ్య లను సత్కరించిన అనంతరం క్లబ్ రెండు రాష్ట్రాల మాజీ రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్, ప్రస్తుత క్లబ్ భద్రాచలం రివర్ సైడ్ అధ్యక్షులు డాక్టర్ బూసిరెడ్డి శంకర్రెడ్డి మాట్లాడుతూ నాయకత్వం అనేది కత్తిమీద సాములాంటిదని, సందర్భాన్ని బట్టి స్పందించాలని, కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టిలో ఉంచుకుని హక్కులు, ఇబ్బందులను సంఘ నాయకులు తీసుకువెళ్లి పరిష్కరించేంత వరకు పోరాటం చేసి సాధించుకోవాలని గుర్తుచేశారు. కార్మికుల కష్టంతో లాభాలు అర్జిస్తున్న ఐటీసీ యాజమాన్యం కార్మికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తే సమస్యలుండవని గుర్తుచేశారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మడిపెద్ది రమేష్, ధనకొండ రాఘవయ్య, బాచినేని రామకృష్ణ, రోటరీ సభ్యులు రవికుమార్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# సదాచార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు మట్టెలు అందజేత



**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సదాచార్ ట్రస్ట్ కార్యాలయంలో నిరుపేద వధువుకు నూతన వస్త్రాలు, మట్టెలను అందజేసినట్లు ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వధువు వైష్ణవి వివాహం నిమిత్తం ట్రస్ట్ సభ్యుల సహకారంతో నూతన వస్త్రాలు,మట్టెలు, పెళ్లికి సంబందించిన సామాన్లు వధువు బంధువు విజయకు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు, ట్రస్ట్ సభ్యులు మిర్యాల శివకుమార్, మనసాని నాగేశ్వరరావు, డాక్టర్ మనసాని మణికంఠ, బచ్చు అంబరీష, ఈగా విజయలక్ష్మి, మిర్యాల కవిత తదితరులు పాల్గొన్నారు.